జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

శనివారం 21 జూన్ 2025 | పేజీలు : 10




# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



- ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి
- వైద్య సేవల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- వైద్య సిబ్బంది బాధ్యతతో సేవలందించాలి
- శుభ్రత,ఔషధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## తప్పు చేసిన వారికి

# చట్టం ప్రకారం ఖచ్చితంగా శిక్ష పడాలి



ఎస్సీ ఎస్టీ ల పై అత్యాచారాలు, దౌర్జన్యాలు జరిగితే తప్పు చేసిన వారికి ఖచ్చితంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మొదటి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పు చేసిన వారికి చట్టం ప్రకారం ఖచ్చితంగా శిక్ష పడాలని బాధితులకు న్యాయం జరగాలన్నారు. ఒకవేళ తప్పుడు కేసులు నమోదు చేస్తే విజిలెన్స్ కమిటీ సభ్యులు నచ్చచెప్పి కేసు ఉపసంహరించుకునే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. తప్పుడు కేసులు పెట్టడం, తప్పు చేసినప్పటికీ శిక్ష పడకుండానే బయట రాజీ పడిపోవడం వల్ల చట్టం నీరుగారిపోతుందని తెలియజేశారు. అదేవిధంగా ఎక్కడైతే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అవుతున్నాయో అది ఏ ప్రాంతంలో జరుగుచున్నాయి, ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాలు నిశితంగా గమనించి నివేదిక రూపొందిస్తే అట్టి ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించవచ్చు అని పోలీస్ శాఖను ఆదేశించారు. ప్రతి నెల 30వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం ఏ గ్రామంలో ఎక్కడ జరగనున్నదో ముందిగానే షెడ్యూల్ రూపొందించి కమిటీ సభ్యులకు, అధికారులకు ఇవ్వడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారం పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ కమిటి సభ్యులు వెళ్ళి హాజరు కావాలని సూచించారు. పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని అర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి



- :జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్
- మద్దూర్ పోలీస్ స్టేషన్ ను అస్మికంగా తనిఖీ చేసిన:జిల్లా ఎస్పీ
- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
- సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ



## చికెన్ వేస్ట్ బోలోరా పట్టివేత



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 20: చికెన్ వేస్ట్ బోలోరా పట్టివేత శుక్రవారం 20,వ తేదీన ఉదయం 7 గంటల 30 నిమిషాల సమయంలో టీఎస్ 06యూబి 5573 బోలోరా వాహనములో అక్రమంగా చికెన్ వేస్ట్ తరలిస్తుండగా ఎన్ హెచ్ 44 హైవే జింకలా పల్లి గ్రామ సమీపములో పట్టుకున్నట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలపడం జరిగింది.డ్రైవర్ సింహాద్రిపై,ఓనర్ పరశురాముడు పై పి.సీ రామాంజనేయులు ఫిర్యాదు మేరకె కేసు నమోదు చేయడం జరిగింది ఎస్సై తెలిపారు.

## కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం

: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మొదటి వేస్ట్ మేనేజ్మెంట్ మీద స్టార్టప్ సమ్మిట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నిష్ణాతులైన వారు ఈరోజు ఒక రోజు సెమినార్ లో పాల్గొన్నారని ఆయన చెప్పారు. 40 స్టార్టప్స్ వచ్చాయని, వారు చేసిన ఆవిష్కరణలు ఇక్కడ ప్రదర్శిస్తున్నారని ఆయన తెలిపారు. పట్టణీకరణ అభివృద్ధి చెందడంతో పాటుగా నగర ప్రాంతాలలో వేస్టేజ్ కూడా అధికంగా పెరుగుతుందని ఆయన చెప్పారు. వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం, వాయు కాలుష్యము అర్బన్ వేస్టేజ్ వలన అవుతుంది అని ఆయన అన్నారు. పెరుగుతున్న కాలుష్యం ద్వారా వివిధ రకాల చెడు బ్యాక్టీరియా లు మన ఆరోగ్యానికి హాని చేస్తున్నాయని, చిన్నపిల్లలకు కూడా వాయు, నీటి కాలుష్యం ద్వారా ఇన్ఫెక్షన్స్ కలుగుతున్నాయని ఆయన చెప్పారు. వీటిని తగ్గించుట కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అని ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ తో కలిసి ఎటువంటి స్కీమ్స్ అమలు చేస్తే నీటి కాలుష్యము , వాయు కాలుష్యము తగ్గించే అవకాశం ఉంటుందో వాటిని తప్పకుండా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ వచ్చిన స్టార్టప్ లపైన పూర్తిగా అధ్యాయనం చేసి తప్పకుండా మన మహబూబ్ నగర్ వినియోగించుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు స్టాల్స్ ను ఆయన ప్రారంభించి సందర్శించి, వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక,పట్టణ అభివృద్ధి శాఖ కమీషనర్ టికె శ్రీదేవి, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

హైదరాబాద్ : హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీజేఎన్ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఎస్ఆర్‌డీపీ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్ఎంసీ, ఎస్ఆర్‌డీపీ ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి. ట్రాఫిక్ వల్ల వృథా అయ్యే ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుంది. వాహనాల వేగాన్ని తగ్గించకుండా నిరీక్షణ లేకుండా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫ్యూచర్ హైదరాబాద్ ? ఫ్లైఓవర్ హబ్! హైదరాబాద్ ఇప్పుడు మెట్రో, మల్టీలెవల్ జంక్షన్, స్మార్ట్ ఫ్లైఓవర్‌ల నగరంగా పేరుగాంచుతోంది. రాబోయే రోజుల్లో మెట్రో రూట్లతో పాటు, రింగ్ రోడ్డు ప్రాజెక్టులతో పాటు మరిన్ని స్మార్ట్ కనెక్టివిటీలు వచ్చే అవకాశాలున్నాయి. ఫ్లైఓవర్‌లు వేగంగా పూర్తవుతున్న తీరును చూస్తే.. ట్రాఫిక్‌తో వేదన భరించాల్సిన రోజులు ముగిసినట్టే అనిపిస్తుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా అడుగులు వేస్తోంది జీహెచ్ఎంసీ. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభంతో నగరంలోని ముఖ్య మార్గాల్లో రద్దీ తగ్గుతుంది. ముఖ్యంగా ఐటీ హబ్ పరిధిలో ఇది కీలకమవుతుంది. హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ క్లాస్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న ఈ మార్పులు నిజంగా అభినందనీయమని నగరవాసులు అంటున్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల : సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లాలోని లింగంపేట్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పర్యటించారు.ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం, దగ్గు ,సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేరకు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని,డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.

## థాయ్‌లాండ్‌లో కొడుకు పెళ్లి.. ఏసీబీ కస్టడీకి నూనె శ్రీధర్..

హైదరాబాద్ : కాళేశ్వరం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీకి తీసుకొని విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కరీంనగర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నటువంటి శ్రీధర్ నివాసం కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు పది రోజుల క్రితం సోదాలు నిర్వహించి రూ.200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించారు. అంతేకాకుండా కుమారుడి వివాహం థాయిలాండ్‌లో చేయగా రిసెప్షన్ హల్దీ ఫంక్షన్స్ రిసార్ట్లలో పలు హోటల్స్ లలో నిర్వహించారు.అధికారులు గుర్తించినటువంటి ఆస్తుల్లో తెల్లాపూర్ లోని విల్లా షేక్పేట్ లో గేటెడ్ కమ్యూనిటీ హాల్లో ప్లాట్, అమీర్‌పేట్‌లో కమర్షియల్, కాంప్లెక్స్ కరీంనగర్‌లో మూడు ప్లాట్లు, హైదరాబాద్ వరంగల్ కరీంనగర్లలో మూడు భవనాలు, 16 ఎకరాల భూమి, 19 ఇళ్ల స్థలాలు, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించారు. ఈ విధంగా పెద్ద మొత్తంలో ఆస్తులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీధర్‌ను కస్టడీకి తీసుకొని విచారిస్తే చాలా అంశాలు బయటపడే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు ఏసీబీ కోర్టులో ఐదు రోజులపాటు కస్టడీ పిటీషన్ను దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు అందుకుగాను ఐదు రోజుల పాటు కస్టడీని అధికారులకు ఇచ్చింది. ఈ రోజు ఉదయం శ్రీధర్ను కస్టడీకి తీసుకొని ఐదు రోజులు పాటు విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కాళేశ్వరంలో కీలక బాధ్యతలు చూసినటువంటి నూనె శ్రీధర్ సంవత్సరం పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసిన అక్కడే ఉండి పనిచేయడం, అందుకుగాను కాళేశ్వరంలో పనిచేస్తున్న ఈఎంసి అనిల్ ఆదేశాల మేరకే అక్కడ ఉండి పనిచేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే అనిల్‌కు ఎవరు ఆదేశాలు జారీ చేశారు? ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసినా ఎందుకు అక్కడే పని చేశారు? ఎవరి ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని కోణంలో ఏసీబీ అధికారులు విచారించబోతున్నారు. మరోవైపు బ్యాంకు లాకర్ సైతం కూడా తెరిచి శ్రీధర్ ఆస్తుల చిట్టాను బయటపెట్టే అవకాశం కనిపిస్తోంది.

## ఆడపులిపేరు క్లీంకారా...

హైదరాబాద్ : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. మెగా గారాల పట్టి 'క్లీంకార' బర్త్ డే సందర్భంగా హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటిలో ఓ ఆడపులికి 'క్లీంకార' పేరు పెట్టారు.ఈ సందర్భంగా టైగర్ ఎన్‌క్లోజర్ వద్ద కూతురు క్లీంకారతో కలిసి దిగిన ఫోటోను ఉపాసన తాజాగా.. తన ఇన్ స్టాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జూ పార్కు సిబ్బందికి థాంక్స్ చెప్పారు ఉపాసన. జూలోని ఓ ఆడపులికి తన కూతురి పేరు పెట్టినట్లు చెప్పారు. 'ఏడాది క్రితం ఇది కేవలం ఓ చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు ఇది ఒక ఉల్లాసభరితమైన ఆడపులి. దానికి మా కుమార్తె క్లీంకార పేరు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన హైదరాబాద్ జూ సిబ్బందికి థాంక్స్. వన్యప్రాణులు అడవికే సొంతం. అయినా వాటిని సంరక్షించేందుకు మేము సపోర్ట్ చేస్తాం. దయ, ధైర్యం, కరుణతో పెరగడం ఇక్కడ ఉంది.' అంటూ రాసుకొచ్చారు.

**క్లీంకార' బర్త్ డే స్పెషల్**

తన కుమార్తె 'క్లీంకార' రెండో బర్త్ డే సందర్భంగా పాపతో కలిసి జూపార్కుకు వెళ్లిన ఉపాసన.. జూలోని వివిధ జంతువుల ఎన్‌క్లోజర్స్ వీక్షించారు. ఆ తర్వాత జూపార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటి పోషణకు అవసరమైన డబ్బులను చెక్కు రూపంలో జూ పార్క్ డైరెక్టర్ డా.సునీల్ హిరేమత్‌ను సంప్రదించి అందజేశారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం






ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి
వైద్య సేవల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి
వైద్య సిబ్బంది బాధ్యతతో సేవలందించాలి
శుభ్రత,ఔషధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్,జూన్ 20** ప్రజా జ్యోతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆస్పత్రిలో ఓపీ రిజిస్టర్, మందుల నిలువలను పరిశీలించి వైద్యులతో మాట్లాడుతూ సమయానుకూలంగా వైద్యులు, సిబ్బంది విధులకు హాజరు కావాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని,వైద్యం కోసం వచ్చిన రోగులను వెంటనే ఆసుపత్రిలో చేర్చుకొని వైద్యం అందించాలని,కేసులు సీరియస్ గా ఉన్నప్పుడు మాత్రమే నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి లేదా ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సదుపాయాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని ఆసుపత్రిలోని వివిధ విభాగాల ద్వారా పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ఓపి వివరాలు,పేషెంట్స్ కు అందుతున్న వైద్య సేవలు,మందులు నిల్వ, డాక్టర్స్,నర్సుల ఖాళీల వివరాలు డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరు తగినంత వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని, ఆసుపత్రిలో శుభ్రత, ఔషధాల అందుబాటు, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోగులపై సానుభూతితో వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించాలని సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు.

# లక్ష్మీ పల్లి లో వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం..

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు..
ఐఓబి మేనేజర్ రాఘవేంద్ర గుప్తా..
పలకలు ప్రదానం చేసిన మాజీ సర్పంచ్ విశ్వేశ్వర చారి..

**దేవరకద్ర జూన్ 20 ప్రజా జ్యోతి**
చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ( ఐ ఓ బి) లక్ష్మీ పల్లి బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర గుప్తా అన్నారు. దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లో నూతనంగా ఒకటవ తరగతి లోని చేరిన విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ యం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన వేడుకలో ఐ ఓ బి మేనేజర్ రాఘవేంద్ర గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెలుగుతూ చదువులో రాణించాలని ఆయన సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన జరుగుతున్నప్పటికీ దేశ సంస్కృతి,సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం అభినందనీయం అని ఆయన అన్నారు. మాజీ సర్పంచ్ రాందేవ్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానం,వాక్కు, విద్యా మొదలైన శక్తులే సరస్వతి మాత అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కంకణ బద్దలై పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని ఆయన కోరారు. పలకలు ప్రదానం చేసిన మాజీ సర్పంచ్ విశ్వేశ్వర చారి లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల లో నూతనంగా ఒకటవ తరగతి లో చేరిన విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ వద్ద విశ్వేశ్వర చారి తన సొంత




ఖర్చులతో విద్యార్థులకు పలకలు, బల పాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యకు ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలను చదివించాలని కోరారు. జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధియే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. బడి ఈడు వయస్సు కలిగిన పిల్లలను బడి లో చేర్పించాలని ఆయన కోరారు. పాఠశాల హెచ్ యం కల్పన మార్గదర్శనంలో విద్యార్థులు ఆలపించిన శ్లోకాలు అందరిని ఆకట్టుకున్నాయి. కాగా ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగేష్ గౌడ్,పాఠశాల హెచ్ యం ఎస్.కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ యం మురళీధర్, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, ఆశ్ర ఖాద్రి, శంకర్, కమల్ రాజ్, మదన్ మోహన్, సుజాత , వెంకట్రాములు, అంగన్వాడీ టీచర్లు, లక్ష్మీ, పాండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి 272 దరఖాస్తుల స్వీకరణ..



**దేవరకద్ర జూన్ 20 ప్రజా జ్యోతి**
రైతు భరోసా పథకానికి 2025-26 సంవత్సరాని కిగాను శుక్రవారం మొత్తం 272 దరఖాస్తులు వచ్చినట్లు వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ విలేకరులకు తెలిపారు. చాలామంది రైతులు కూడా రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఉన్నందుకు చాలామంది రైతులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసిన తర్వాత ఆన్లైన్లో పేర్లు ఎక్కించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వంట మాస్టర్ లేదని కాలేజికి తాళం వేసిన విద్యార్థులు..



**జూన్ 20 గద్వాల ( ప్రజా జ్యోతి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలో ఉన్న పాలమూరు పీజీ కేంద్రంలో కొద్దిరోజులుగా వంటమాస్టర్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు.వంటమాస్టర్ లేకపోవడంతో నిత్యం విద్యార్థులే మూడు పూటలా వంటలు వండుకుని తిని కళాశాలకు వస్తున్నామని దీంతో ఇబ్బందిగా మారిందని విద్యార్థులు వాపోయారు. పీజీ కేంద్రంలో వంటమాస్టర్ ను ఏర్పాటు చేయాలని నిరసిస్తూ కళాశాల గేట్ కు తాళం వేసి నిరసన చేపట్టారు.గతంలో విద్యార్థులు లేరనే ఉద్దేశ్యంతో వంట మాస్టర్ ను ఏర్పాటు చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని ఇప్పుడు విద్యార్థులు వున్నా వంట మాస్టర్ ను ఏర్పాటు చేయలేకపోతున్నారని విద్యార్థులు ఆరోపించారు.

## స్టాఫ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**నాగర్ కర్నూల్ : జూన్ 20ప్రజా జ్యోతి** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ మాజీ నేత కామ్రేడ్ తారకానాథ్ వర్ధంతిని పురస్కరించు చుకొని జిల్లా కేంద్రంలోని సర్వోదయ వికలాంగుల ఆశ్రమం లో ఎస్బీఐ బ్యాంక్ ఉద్యోగులు శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సందర్భంగా ఎస్బీఐ యూనియన్ మాజీనేత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. వికలాంగ విద్యార్థులకు బియ్యం, నూనె, పప్పు ఇతర నిత్యవసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూలు, ఐతోల్, తెలకపల్లి, బిజినపల్లి, ఉయ్యాలవాడ, మంగనూర్, వట్టెం శాఖల లోకల్ సెక్రెటరీస్, స్టాఫ్ మురళీధర్, సర్వోదయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) జూన్ 20 :**ఎప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సమాంతరంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని తిరుమల హిల్స్ లో ప్రతిభ విద్యాసంస్థలు మహంతి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం నాడు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మహబూబ్ నగర్ కు ఎలాంటి వనరులు లేవని మనకు ఉన్న ఏకైక వనరులు మన జ్ఞానమే అని ఆయన తెలిపారు.మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పం మాకే కాదు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందన్నారు. అందుకే మన మహబూబ్ నగర్ కు ఐఐఐటి కళాశాలను బహుమతి గా ఇచ్చారన్నారు అన్నారు.మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలనే ఆలోచన ఎమ్మెల్యే లకే కాదు సామాన్య పౌరుడికి ఉండాలని ఆయన స్పష్టం చేశారు.అకుంఠిత దీక్షతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే అని ఆయన తెలిపారు. మన ఆలోచనల్లో మార్పు రావాలన్నారు.మన మహబూబ్ నగర్ పిల్లలు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించాలని చదువుతో పాటు కళలు.సాహిత్యం. క్రీడలు లలో మన మహబూబ్ నగర్ పిల్లలు రాణించాలని ఆయన అన్నారు. ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థిని మంజుశ్రీ నీట్ ఎంట్రెన్స్ నందు ఆల్ ఇండియా లో 1902 ర్యాంకు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. అంతకుముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ చదువు మీద ప్రత్యేక శ్రద్ధను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు చూపిస్తున్నారని ముఖ్యమంత్రితో చర్చించి ఒప్పించి మహబూబ్ నగర్ జిల్లాకు ఐఐఐటి కళాశాల రావడానికి ప్రధాన భూమిక పోషించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్. ఐఎన్టీయుసి రాములు యాదవ్. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు. మహతి పాఠశాల చైర్మన్ మంజుల దేవి.డైరెక్టర్లు వేంకటేశ్వర రెడ్డి జనార్ధన్ రెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించిన కలెక్టర్

-భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 18 (ప్రజా జ్యోతి):** భూ భారతి సదస్సు ద్వారా భూ సమస్యలపై వచ్చినటువంటి ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ చట్టాల అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని రైతులకు భూ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఈనెల జూన్ 3 నుండి జూన్ 20 వరకు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఈరోజు చివరి రోజు మఖ్తల్ మున్సిపాలిటీలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా దాదాపు 3,500 దరఖాస్తులు వచ్చాయని మే నెలలో నారాయణపేట జిల్లా మద్దూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ సమస్యలపై వచ్చినటువంటి దరఖాస్తులను వంద శాతం భూసమస్యలు పరిష్కరించామన్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన అన్ని దరఖాస్తులు పరిశీలించి క్యాటగిరిగా విభజించి భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహకం




గద్వాల జూన్20(ప్రజాజ్యోతి డివిజన్): ఇంటర్మీడియట్ ఫలితాలలో 991మార్కులు సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహకం నగదు బహుమతి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో అందజేశారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ప్రభుత్వం బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 991మార్కులు సాధించిన విద్యార్థిని గద్వాల మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సంధ్యకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్ రూ.30వేలు నగదు ప్రోత్సాహకం బహుమతి అందజేశారు. భవిష్యత్తులో విద్యార్థినికి చదువుకోడానికి ఉన్నత స్థాయిలో అన్ని విధాలుగా ఆర్థికంగా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ముందల పరిశుభ్రంగా ఉంచుకోండి..



దేవరకద్ర జూన్ 20 ప్రజా జ్యోతి ఇంటి ముందల అపరిశుభ్రతంగా ఉండకుండా పరి శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశా వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ఇంటి ముందల ఉన్న మురికి నీటిని తొలగించి పరిశుభ్రంగా ఉన్న నీటిని వాడుకోవాలని వారు కోరారు. అపరిశుభ్రతగా ఉంటే అనేక వ్యాధులు వస్తాయని అందుకు ప్రజలు జాగ్రత్త వహించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ద

## అమ్మవారికి భక్తితో పూజలు..



దేవరకద్ర జూన్ 20 ప్రజా జ్యోతి మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అరే అర్చకులు హరి శంకర శర్మ, అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. మహిళలు అమ్మవారికి పూజలు చేసిన అనంతరము ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమంలో నిర్వహించారు తదుపరి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ..



దేవరకద్ర జూన్ 20 ప్రజా జ్యోతి నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని ఇస్రంపల్లి గ్రామంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసరం కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో భాగంగా టమాసమ్మ కురుమన్న,ఊ టశామీమ్ బి ఇమామ్ సాబ్,ఊ టబుచ్చమ్మ కృష్ణయ్య,ఊ టఅబ్దుల్ బి చాంద్ హుస్సేన్,ఊ టఉద్యాల శృతి నాగరాజు,ఊ ప్రొసిడింగ్ వచ్చిన వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్లానింగ్ మరియు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎ ఈ, రవి , గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు గారు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సలాం , గొల్ల కృష్ణయ్య , ఉషన్న, బోయ కురుమన్న, వాకిటి శ్రీనివాసులు, ఉల్లి, సత్యన, నాగరాజు, సయ్యద్, వాకిటి కృష్ణయ్య, నర్సింలు, తిరుపతయ్య, నహీద్, నన్నేమియా, మరియు గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి



:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్
మద్దూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన:జిల్లా ఎస్పీ
గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.


**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్20:** శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మద్దూర్ పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివరాలు,ఎక్కువ ఏలాంటి కేసులు వస్తున్నాయని, రిసెప్షన్ స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయినా వెంటనే రిసిప్ట్,ఎఫ్ఐఆర్ కాపీ తప్పకుండా ఇవ్వాలని సూచించారు.ప్రజలు తీసుకువచ్చే ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు,ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరూ కృషి చేయాలని, సిబ్బంది ఏ డ్యూటీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సిబంది అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్, 5ఎస్ అమలు, ఎచ్ ఆర్ యమ్ ఎస్, జనరల్ డైరీ రికార్డులు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబంధించి పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా,పిడిఎస్ రైస్,మత్తు పదార్థాల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ, ~ ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో చేరికకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక




**గద్వాల జూన్ 20(ప్రజాజ్యోతి డివిజన్):** బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు నిబంధనల ప్రకారం లక్కి డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో నిర్దేశించిన ప్రైవేట్ పాఠశాలల్లో 2025- 26 విద్యా సంవత్సరంనకు ఒకటవ తరగతిలో చేరేందుకు 57సీట్లు(నాన్ రెసిడెన్షియల్), ఐదో తరగతిలో చేరేందుకు 59 సీట్లు (రెసిడెన్షియల్)కేటాయించగా మొత్తం 760 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. గ్రూప్ వారీగా వీరిలో 33రిజర్వేషన్లు బాలికలకు కేటాయించగా, మిగిలిన సీట్లను జనరల్ కోటాలో లక్కిడిప్ తీసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆయా తరగతిలో రిజర్వేషన్లు ఉన్న బాలికలు, జనరల్ కోటాలో ఐదు మంది చొప్పున అదనంగా వెయిటింగ్ లిస్టులో ఉంచేందుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరకుంటే ప్రాధాన్య క్రమంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ ధృవపత్రాలను తీసుకొని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. లక్కీ డ్రా ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభానికి అల్లుకుపోయిన పూల చెట్లు.



**దేవరకద్ర జూన్ 20 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో అమ్మాపూర్ వైపు వెళ్లే రహదారి పక్కన ఒక కరెంట్ స్తంభానికి పూల చెట్లు అల్లుకొని పోయాయి. అలా ఉంటే సామాన్య ప్రజలు తెలువక స్తంభాన్ని పట్టుకుంటే విద్యుత్ సరఫరా వస్తుందని అందుకు అధికారులు శ్రద్ధతీసుకొని వెంటనే కరెంటు స్తంభానికి అల్లుకొని పోయిన చెట్లను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు పెట్టుబడి భరోసా

రూ.175.49 కోట్లు నేరుగా ఖాతాల్లోకి
వానాకాలం సాగుకు ముందే
జోగులాంబ గద్వాల జిల్లాలో 1.48 లక్షల మందికి లబ్ధి



**గద్వాల జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న"రైతు భరోసా"పథకం ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలోని 1.48లక్షల మంది రైతులకు రూ. 175.49 కోట్లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం రైతుకు భరోసా మాత్రమే కాదు,భవిష్యత్తుపై ఆశ కూడా,వానాకాలం పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఈ చర్య తీసుకుందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన1,48,182మంది అర్హులైన రైతులకు రూ. 175 కోట్లు49లక్షల7 వేల 306 రూపాయలు పెట్టుబడి సాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయబడిందని తెలిపారు. అర్హులైన రైతుల బ్యాంకు,భూ వివరాలను రైతు భరోసా పోర్టల్లో నమోదు చేసి,నిధులను సమర్థవంతంగా జమ చేశామని, మిగిలిన రైతులకు కూడా త్వరలో సాయం జమ చేయబడుతుందని అధికారులు తెలిపారు. రైతు కాళ్లకు బాసటగా నిలవాలి అంటే మాటలు చాలవు చర్యలే మాధ్యమం. రైతు భరోసా దానికి నిదర్శనం. ప్రతి ఎకరాకు,ప్రతి రైతుకు ప్రభుత్వం ఒక మిత్రుడిలా ఉండేందుకు ఈ పథకం ఒక వేదికగా మారుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి


యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం
జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి. డాక్టర్ కృష్ణ



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 20:** నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పిల్లలమర్రిలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయదని యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నంత అధికారులు ఈ యోగా దే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# మా భూ సమస్యలు పరిష్కరించండి సార్



**అడిషనల్ కలెక్టర్ మరియు ఆర్డీవో నందు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించండి:మద్దూర్ మండల రైతుల ఆవేదన**

**రైతుల సమస్యలు అతి త్వరలో పరిష్కరిస్తాం:మద్దూర్ మండల ఎమ్మార్వో మహేష్ గౌడ్**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్20:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రత్యేకంగా తీసుకువచ్చిన భూ భారతి వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు సమస్యలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెరవేరుతాయని భూ భారతి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టారు.నారాయణ పేట జిల్లా మద్దూర్ మండలంలో భూ భారతిలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో చాలామంది రైతులు తాము పడుతున్న ఇబ్బందుల గురించి భూ భారతి రెవెన్యూ సదస్సులో భారీ ఎత్తున్న దరఖాస్తులు చేసుకున్నారు.మద్దూర్ మండలాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి గత నెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.ఈ సదస్సులకు జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో, తహశీల్ధార్ ఆధ్వర్యంలో వివిధ రెవెన్యూ గ్రామాల నుంచి మొత్తం 1341 దరఖాస్తులను దాఖలు చేసుకున్నారు.భూ సమస్యలను పరిష్కారిస్తామని ధరణి స్ధానంలో భూ భారతిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది.మద్దూర్ మండలంలో మొత్తం 1341 దరఖాస్తుల్లో కొంతమందికి ఫోన్‌ల ద్వారా సమాచారం ఇచ్చి నేరుగా రెవెన్యూ అధికారులు వారివారి ల్యాండ్‌లోకి వెళ్లి ఎంక్వయిరీ చేశారు.ఇంకా చాలామంది రైతులకు ఫోన్ సమాచారం రాలేదని చాలామంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం 475 దరఖాస్తులకు మాత్రమే పరిష్కరించినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. ప్రొసీడింగ్స్ ఎప్పుడు ఇస్తారు సార్....? భూ భారతి కింద మొదట పైలెట్ ప్రాజెక్ట్ కింద 3 మండలాలు ఎంపిక చేశారు.వాటిలో మద్దూర్ మండలంలో 1341 దరఖాస్తులు స్వీకరించారు.వీటికి సంబంధించి జూన్ 2వ తేదీన ప్రొసీడింగ్ అర్డర్‌లు ఇస్తామని రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులు సదస్సులో రైతులకు హామీలిచ్చారు.కొందరికి మాత్రమే ఇచ్చారు.ఇంకా రైతులకు సదస్సులు జరిగి నెల రోజులు అవుతున్నా వీటికి మోక్షం లభించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతులకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.1345 దరఖాస్తులో అధికారులు పరిశీలన చేసి 475 మంది రైతుల భూ సమస్యలు తీర్చడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు.మిగతా 866 మంది రైతుల దరఖాస్తులు అండర్ ప్రాసెస్లో ఉన్నాయి అన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు తాసిల్దార్ కార్యాలయం నుంచి ఆర్డిఓ కలెక్టర్ ఆఫీస్ కు పంపించడం జరిగిందని తెలిపారు.రైతుల దరఖాస్తులో చాలామంది రైతులవి ఆర్డీఓ పెండింగ్ మరియు అడిషనల్ కలెక్టర్ పెండింగ్ అని ఆన్లైన్లో చూయిస్తుంది.జిల్లా అధికారులు నెలలు గడుస్తున్న రైతుల సమస్యలు తీర్చడం లేదని మద్దూరు మండల రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కొన్ని భూభారతి దరఖాస్తులు ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ నందు పెండింగ్....?భూభారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న కొందరు రైతులు తాహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.వీటి యొక్క దరఖాస్తు ఆర్డీవో మరియు అడిషనల్ కలెక్టర్ దగ్గర పెండింగ్లో ఉన్నాయి.దయచేసి జిల్లా అధికారులు వెంటనే స్పందించి మా భూ సమస్యని పరిష్కరించాలని మద్దూరు మండల రైతులు కోరుతున్నారు. ప్రతి రైతు భూసమస్యను పరిష్కరిస్తాం:ఎమ్మార్వో మహేష్ గౌడ్ మద్దూరు మండలంలో భూభారతి కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 475 మంది రైతుల సమస్యలు తీర్చినాము. మిగతా కొన్ని తిరస్కరించబడినవి ఇంకా కొన్ని పై అధికారులకు దరఖాస్తులు పంపబడినవి పెండింగ్లో ఉన్న దరఖాస్తులు త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మార్వోమహేష్ గౌడ్ తెలిపారు.

# ఈ నెల26న, ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**-ఆప్తాలమిక్ అధికారి**

**కొట్ర బాలాజీ**



**నాగర్ కర్నూల్ : జూన్ 20 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 26 న (గురువారం) ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ తమ వెంట తెచ్చుకోవాలని వివరాలకు 9440876556-7386940480 లో సంప్రదించాలన్నారు.

## ఎనిమిది సంవత్సరాల బాలికపై గుర్తుతెలియని వ్యక్తి అత్యాచారం..?

**జిల్లా ఆస్పత్రి ఔట్ పోస్ట్ సిబంది సమాచారంతో ఆలస్యంగా వెలుగులోకి ఘటనలి**

**జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక**

**జడ్చర్ల మండలంలో తీవ్ర కలకలం రేపుతున్న ఘటన**

**రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ జానకి**

**జడ్చర్ల : జూన్ 20 (ప్రజా జ్యోతి)** అభం శుభం తెలియని ఎనిమిదేళ్ల బాలికపై గుర్తుతెలియని వ్యక్తి అత్యాచారం..? చేయడంతో ..? తీవ్ర అస్వస్థతకు గురై జిల్లా ఆస్పత్రిలో బాలిక చికిత్స పొందుతుంది. జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది జడ్చర్ల పోలీసులకు సమాచారం అందించడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన జడ్చర్ల మండలంలో తీవ్ర కలకలం రేపుతుంది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ జానకి జడ్చర్ల పోలీస్ స్టేషన్ కు చేరుకొని విచారణ చేపడుతున్నారు. మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 8 ఏళ్ల బాలిక కు అనారోగ్యం, వాంతులు అవుతుండడంతో బుధవారం బాలిక ను 108 సహాయంతో తల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించింది బాలికకు చికిత్స అందిస్తున్న జిల్లా ఆసుపత్రి వైద్యులు బాలికపై గత రెండు మూడు రోజుల క్రితం అత్యాచారం జరిగినట్లు అనుమానిస్తూ ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించారు దీంతో వారు జడ్చర్ల పోలీసులకు సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన సమాచారం అందుకున్న జడ్చర్ల పోలీసులు రంగంలోకి దిగి ఘటనపై లోతుగా విచారణ చేపడుతున్నారు. కాగా బాలిక తల్లి కూలి పనికి వెళ్లగా తండ్రి పని నిమిత్తం బయటకు వెళ్లాడని ఈ క్రమంలోనే ఇంటి వద్ద ఉన్న బాలికపై గుర్తు తెలియని వ్యక్తి అత్యాచారం చేయడంతో..? తల్లి ఇంటికి వచ్చేసరికి బాలిక తీవ్ర జ్వరంతోపాటు రక్తస్రావం కావడాన్నీ గమనించిన తల్లి ఇంటి వద్దనే రెండు రోజులపాటు ఉంచుకుంది అయినా కూడా జ్వరం తగ్గడంతో వాంతులు కావడంతో బాలికను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లింది ఈ క్రమంలోనే అక్కడి వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. కాగా మండల పరిధిలో ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం జరిగిన ఘటన మండలంలో తీవ్ర కలకలం రేపుతుంది. ఈ ఘటన సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ జానకి జడ్చర్ల పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఈ ఘటనపై పట్టణ సిఐ కమలాకర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు కేసు విచారణ అత్యంత వేగంగా చేపట్టాలని నిందితుడు ఎంతటి వాడైనా శిక్ష నుండి తప్పించుకోవడానికి వీల్లేదని ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుండుమాల్ ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా అక్షరాభ్యాసం.




**గుండుమాల్ : ప్రతినిధి 20 జూన్ 2025 (ప్రజా జ్యోతి ):** శుక్రవారం రోజు గుండుమాల్ లోని స్థానిక కేంద్ర ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గుండుమాల్ మండల విద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి , సి ఆర్ పి దస్తయ్య గౌడ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో 159,201మంది రైతుల ఖాతాల్లో రూ.185 కోట్ల 69 లక్షల రైతు భరోసా నిధులు జమ**

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**

మద్దూరు మండలంలో 14001 మంది రైతులకు 14 కోట్ల 50 లక్షలు,గుండుమాల్ మండలంలో 6911 మంది రైతులకు 7 కోట్ల 37 లక్షలు,కోస్గి మండలంలో 11025 మంది రైతులకు 11కోట్ల 22 లక్షలు,కొత్తపల్లి మండలంలో 6506 మంది రైతులకు 6 కోట్ల 97 లక్షలు నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్20:రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 1,59,201 మంది రైతుల ఖాతాల్లో రూ.185 కోట్ల 69 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 183273మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు



జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్

అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 262 కోట్ల 03 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 159,201 మంది రైతులకు 185 కోట్ల 69 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.గుండుమాల్ మండలంలో 6911 మంది రైతులకు 7 కోట్ల 37 లక్షల రూ.లు, కోస్గి మండలంలో 11025 మంది రైతులకు 11కోట్ల 22 లక్షల రూ.లు, కొత్తపల్లి మండలంలో 6506 మంది రైతులకు 6 కోట్ల 97 లక్షలు, మద్దూరు మండలంలో 14001 మంది రైతులకు 14 కోట్ల 50 లక్షల రూ.లు, కృష్ణ మండలంలో 6906 మంది రైతులకు 9 కోట్ల 94 లక్షల రూ.లు, మాగనూరు మండలంలో 8164 మంది రైతులకు 11 కోట్ల 39 లక్షల రూ.లు, మక్తల్ మండలంలో 18950 మంది రైతులకు 24 కోట్ల 97 లక్షల రూ.లు, నర్వ మండలంలో 12012 మంది రైతులకు 16 కోట్ల 24 లక్షల రూ.లు, ఉట్కూరు మండలంలో 16301 మంది రైతులకు 21 కోట్ల 43 లక్షల రూపాయలు, దామరగిద్ద మండలము లో 17216 మంది రైతులకు 18 కోట్ల 35 లక్షల రూపాయలు , ధన్వాడ మండలం 10270 మంది రైతులకు 10 కోట్ల 43 లక్షల రూపాయలు, మరికల్ మండలం లో 12266 మంది రైతులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలు, నారాయణపేట మండలంలో 18664 మంది రైతులకు 19 కోట్ల 41 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు.ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లా లోని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేషన్ దుకాణం మార్కెట్ గోడౌన్ కు స్థల పరిశీలన చేసిన అదనపు కలెక్టర్



వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి): శుక్రవారం కొత్తకోట మండలం చెర్లపల్లి గ్రామంలో చౌక ధర దుకాణాన్ని అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణంలో పంపిణీ అవుతున్న బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రేషన్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన అదనపు కలెక్టర్ రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల నుండి వచ్చిన అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, చెర్లపల్లి గ్రామ పరిధిలోని మార్కెట్ గోడౌన్ నిర్మాణం కోసం ఉద్దేశించిన స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**-డిఇఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్, జూన్ 20(ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం లింగాల మండలంలోని బాకారం, సూరపూర్, లింగాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలు,కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు సమాజానికి నమ్మకం పెంచడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులుగా మేము సిద్ధంగా ఉన్నామని,కావున తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలన్నారు. విద్యా వ్యవస్థను ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులుగా మనపై ఉందని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పునః ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్క్ బుక్కులు ఇవ్వడం, మధ్యాహ్నం భోజనంలో నాణ్యతను పెంచడం వంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తల్లిదండ్రులకు తెలుపాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల చర్యలతో సర్కారు స్కూళ్లపై ప్రజలు కోల్పోయిన నమ్మకాన్ని నిలబెట్టే లా చర్యలు తీసుకోవాలని డిఇఓ సూచించారు. డిఇఓ రమేష్ కుమార్ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహులు ఉన్నారు.

# రైతు భరోసా పెట్టుబడి సాయం కింద 184.17 కోట్ల రూ.లు రైతుల అకౌంట్ల లో జమ

మహబూబ్ నగర్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) వానాకాలం సీజన్ 2025 పంట పెట్టుబడి సాయం కింద రైతులకు ప్రభుత్వం శుక్రవారం ఉదయం 10 గంటల వరకు జిల్లాలో 1,97,093 మంది రైతులకు 184 కోట్ల 17 లక్షల రూ.లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ తెలిపారు. జూన్ 16 నుండి జూన్ 20 ఉదయం 10 గంటల వరకు రైతు భరోసా కింద ప్రభుత్వం 5 ఎకరాల లోపు 1,97,093 మంది రైతుల ఖాతాలకు నిధులు జిల్లాలో 184.17 కోట్ల



రూ.లు నిధులు జమ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 2,54,059 అర్హులైన రైతులకు 255.48 కోట్ల రూ.లు రైతు భరోసా నిధులు విడుదలకు ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ఇందులో 5 ఎకరాల లోపు 2,08,486 రైతుల కు సంబంధించి 230.08 కోట్ల రూ.లు ట్రెజరీ కి పంపగా రైతుల ఖాతాలకు 184.17 కోట్ల రూ.లు జమ కావడం జరిగిందని తెలిపారు.

# దోమల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి





– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** దోమల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫ్రై డే – డ్రై డే లో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. డ్రై డే రోజు పాటిస్తున్న విధానాలను, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అంశాలను ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూ, చికన్ గునియా కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో తిరిగి దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి పరిసరాల్లో, ఇంటి పై కప్పు పై పాత టైర్లు, కుండలు, సీసాల్లో నిలువ నీరు ఆగకుండా నీరు పారవేయాలనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన మూతలేని ట్యాంకుల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షల్లు చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. డెంగ్యూ, చికెన్ గునియా కేసులు నమోదు కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆత్మకూరు స్టేడియం గ్రౌండ లో ఓపెన్ జిమ్ స్టేడియం గ్రౌండు లో ప్రజలకు వ్యాయామానికి ఉపయోగపడే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయి జూనియర్ కళాశాలలో చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ను ఆదేశించారు. పాఠశాలలో గత సంవత్సరం ఎంత మంది ప్రవేశాలు తీసుకున్నారు? ఈ విద్యా సంవత్సరంలో ఎంతమంది కొత్తగా ప్రవేశాలు తీసుకున్నారో వివరాలు అడిగారు. పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసిల్దార్ చాంద్ పాషా, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి



-కాకోజు పాండురంగస్వామి

**నాగర్ కర్నూల్ : జూన్ 20 ప్రజా జ్యోతి** ఉరుకుల పరుగుల జీవన విధానంలో ఒత్తిడికి గురవుతున్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని బ్రహ్మశ్రీ కాకోజు పాండురంగస్వామి అన్నారు. శుక్రవారం లట్టుపల్లిగ్రామంలోని గండి చెఱువు గుట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి 11వ వార్షికోత్సవం స్వామి వారికి అభిషేకం, సకలదేవత హెూమం అంకురార్పణం, కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ కాకోజు పాండురంగస్వామి దంపతులకు పాదపూజ కార్యక్రమాన్ని నాగపూరి నాగరాజు, నాగేశ్వరి దంపతులు, చీర్ల బీముడు సాగర్ లక్ష్మీ దంపతులు అన్నప్రసాద దాతలు వెంకటేష్ సాగర్, భవ్యశ్రీ,రవి సాగర్ హైదరాబాద్ వాసులు 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'గురు దక్షిణ'గా 'పాద పూజ' చేశారు. అర్చక పరివారం వేద పండితులు మంత్రం చదివి వినిపించారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహబూబ్ నగర్ సప్త భజన మండలి భక్తి గీతాలు,లట్టుపల్లి ఆంజనేయ స్వామి మహిళల కొళాటాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు,మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు చక చక జమ

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు చక చక జమ అవుతున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 16వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి హైదరాబాద్ నుండి రైతు నేస్తం కార్యక్రమం కార్యక్రమం సందర్భంగా కంప్యూటర్ మీట నొక్కి రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా విడుదల చేశారు. జూన్ 16 నుండి రోజుకు కొంత మంది రైతులకు ఎకరాల చొప్పున రైతు భరోసా జమ చేస్తున్నట్లు తెలిపారు. సమయానికి రైతులకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రైతు భరోసా ఖాతాల్లో జమ చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. శుక్రవారం నాడు వనపర్తి జిల్లాలో అయిదు ఎకరాల వరకు ఉన్న 11476 మంది రైతుల ఖాతాల్లో రూ. 30,05,62,758/- లు జమ చేసినట్లు తెలియజేశారు. కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు, ఇప్పటి వరకు రైతు భరోసా పొందని రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణాధికారిని సంప్రదించాలని కోరారు.

## భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** భూ సమస్యల పై భూ భారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు నిర్దేశిత సమయం లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. శుక్రవారం అడ్డాకుల్ మండలం గుడి బండ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరై అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా వివరాలుఅడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, తెలిపారు . రెవెన్యూ సదస్సుల లో వచ్చిన దరఖాస్తుల. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో తప్పని సరిగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారికి చట్టం ప్రకారం ఖచ్చితంగా శిక్ష పడాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఎస్సీ ఎస్టీ ల పై అత్యాచారాలు, దౌర్జన్యాలు జరిగితే తప్పు చేసిన వారికి ఖచ్చితంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మొదటి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పు చేసిన వారికి చట్టం ప్రకారం ఖచ్చితంగా శిక్ష పడాలని బాధితులకు న్యాయం జరగాలన్నారు. ఒకవేళ తప్పుడు కేసులు నమోదు చేస్తే విజిలెన్స్ కమిటీ సభ్యులు నచ్చచెప్పి కేసు ఉపసంహరించుకునే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. తప్పుడు కేసులు పెట్టడం, తప్పు చేసినప్పటికీ శిక్ష పడకుండానే బయట రాజీ పడిపోవడం వల్ల చట్టం నీరుగారిపోతుందని తెలియజేశారు. అదేవిధంగా ఎక్కడైతే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అవుతున్నాయో అది ఏ ప్రాంతంలో జరుగుచున్నాయి, ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాలు నిశితంగా గమనించి నివేదిక రూపొందిస్తే అట్టి ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టీ సమస్యను పరిష్కరించవచ్చు అని పోలీస్ శాఖను ఆదేశించారు. ప్రతి నెల 30వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం ఏ గ్రామంలో ఎక్కడ జరగనున్నదో ముందిగానే షెడ్యూల్ రూపొందించి కమిటీ సభ్యులకు, అధికారులకు ఇవ్వడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారం పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ కమిటి సభ్యులు వెళ్ళి హాజరు కావాలని సూచించారు. పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని అర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలకు ఎక్కడైనా అస్పృశ్యత వంటి సమస్యలు దృష్టికి వస్తె విజిలెన్స్ కమిటి సభ్యులు, పోలీస్ సిబ్బంది, అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆ గ్రామానికి వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టంలోని షెడ్యూల్ 3 పై కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ అధికారిని ఆదేశించారు. అదే విధంగా డి.ఎస్.పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2023 నుండి ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 58 ఎస్సీ, 10 ఎస్టి మొత్తం 68 అట్రాసిటీ కేసులు నమోదయాయని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో బాధితులకు మొదటి దశలో 48 మందికి చట్టం ప్రకారం నష్టపరిహారం రూ.27,2000 లు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని, రెండవ దశలో 25 మందికి 40 లక్షల రూపాయలు పరిహారంగా ఇవ్వడం జరిగిందన్నారు. 21 మందికి



మంజూరు కాలేదని నివేదిక సమర్పించారు. 59 కేసుల్లో చార్జి షీట్ ఫైల్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 108 పి.టి కేసులు నమోదు అయ్యాయని వివరించారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో 2024 నుండి ఎస్సీ ఎస్టీ 26 పోక్సో కేసులు నమోదు అయ్యాయని, వాటిలో 17 కేసులకు రూ. 6,50,000 లు పరిహారంగా అందజేయడం జరిగిందని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ పరిహారం రావాల్సిన ప్రతి ఒక్కరికి పరిహారం ఇచ్చే విధంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కు నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ కమిటి సభ్యుడు ఎడవల్లి వీరప్ప మాట్లాడుతూ బుడగ జంగం వారి పై దాడులు జరుగుచున్నాయని, ముమ్మాలపల్లి, గోపాల్ పేట మండలం చాకల్ పల్లి లో బుడగ జంగం వారికి బెదిరించడం, రచ్చకట్ట పై కూర్చోకుండా చేయడం వాటి దౌర్జన్యాలు జరుగుచున్నాయన్నారు. స్పందించిన కలెక్టర్ బెదిరించే వారిపై కేసులు నమోదు చేసి తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా కమిటీ సభ్యులు వెళ్ళి బుడగ జంగాల ప్రజలకు ధైర్యం చెప్పాలనీ సూచించారు. బుడగ జంగం విద్యార్థులకు ఎవరికైన హాస్టల్ వసతి, పాఠశాలలో సీటు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, ఈ డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం పిడి డి ఆర్ డి ఓ ఉమాదేవి, కమిటీ సభ్యులు అగ్రికల్చర్ అధికారి గోవింద్ నాయక్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డి డబ్ల్యు ఓ సుధారాణి, సి. విశ్వం బాబు, నాగన్న, రామచందర్, వీరప్ప మాదారి భోజరాజు, స్వచ్ఛంద సంస్థల నుండి చిన్నమ్మ థామస్, ఏకే హమర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనీ

**బిఆర్ఎస్వి నాయకులు డిమాండ్**

**ఐజా (ప్రజా జ్యోతి) జూన్ 20:** ఐజ మండల కేంద్రంలో ప్రైవేటు స్కూల్ యజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తుండడంతో బిఆర్ఎస్ పార్టీ, బిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లు పుస్తకాలు టైయి, బెల్టు, యూనిఫామ్స్ అమ్ముకోవడం మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలి. కానీ నిబంధనలు పాటించకుండా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. గుర్తింపు లేకుండా, సరైనటువంటి వసతులు, ప్లే గ్రౌండ్, లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలి అనేకసార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుతు అడ్మిషన్లు చేస్తున్నారు. 2 వ,3 వ తరగతి లకి 36 వేల నుండి 50వేలు, వరకు



తీసుకోవడం జరుగుతుంది అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేష వెంకటేష్, ఐజ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్, బిఆర్ఎస్వి ఐజ మండల అధ్యక్షుడు బింగి దొడ్డి మాత్తాలి, ఐజ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి, నక్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి,

తాసిల్దార్ నర్సింగరావు



**జడ్చర్ల జూన్20 (ప్రజా జ్యోతి)** రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని తాసిల్దార్ నర్సింగ్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాదేపల్లి నస్రుల్లాబాద్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో చివరి రోజు ఉండగా పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు వచ్చిన రైతులు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నారని వాటిని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని తాసిల్దార్ నర్సింగరావు పేర్కొన్నారు. రైతుల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందజేస్తున్నామన్నారు ఆగస్టు 15వ తేదీలోగా రెవెన్యూ సదస్సులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని వివరించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా భూ సమస్యలను పరిష్కరించాలని, ఏ గ్రామాల్లో ఎన్ని సమస్యలు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల్లోని రైతులకు పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారులు.

**జూన్ 20 గద్వాల (ప్రజా జ్యోతి)** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూల్ చేస్తూ, పాఠ్యపుస్తకాలు ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పేద విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయి. నిన్న జరిగిన శ్రీ చైతన్య పాఠశాలలో రూ. 5,000 నుంచి 10,000




వరకు పాఠ్యపుస్తకాలను యాజమాన్యాలు విద్యార్థులకు విక్రయిస్తున్న ఇట్టి విషయము ఆధారాలతో జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి వచ్చిన ఆ పాఠశాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ తూ.. తూ మంత్రంగా విచారణ చేసి పాఠశాల యాజమాన్యానికి సహకరించి పాఠశాల పై ఎటువంటి పనిష్మెంట్ ఇవ్వకుండా సహకరిస్తున్నారు. శ్రీ చైతన్య పాఠశాల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటికైనా నిద్ర మత్తులో ఉన్న విద్యాశాఖ అధికారులు మత్తును వీడి శ్రీ చైతన్య పాఠశాలపై తగు చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు సహకరించాలని, అలాగే గద్వాలలో ప్రైవేట్ పాఠశాలలు దాదాపుగా 99పాఠశాలలో ఇదేవిధంగా జరుగుతుందని అన్ని పాఠశాలలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# జోగులాంబ జోన్ ఎస్పీలతో సమీక్షా సమావేశం






మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్** 20: ఎస్కార్ట్ డ్యూటీలు భద్రతా ప్రామాణికాలు సమన్వయంపై ప్రత్యేక దృష్టి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నాడు మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ. జోగులాంబ జోన్-7. డిఐజి ఎల్.ఎస్.చౌహాన్ సమన్వయంతో జోగులాంబ జోన్-7 పరిధిలోని జిల్లా వారిగా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసమీక్ష సమావేశంలో సంబంధిత జిల్లాల జిల్లా పోలీసు అధికారులు ఎస్పీలు డీఎస్పీలు ఆర్మ్ రిజర్వ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధానంగా ఖైదీల ఎస్కార్ట్ డ్యూటీల నిర్వహణ భద్రతా చర్యలు జైలు కోర్టు మధ్య సమన్వయం అనుమానాస్పద కార్యకలాపాల పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. విచారణలో ఉన్న ఖైదీలు శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను కోర్టులకు ఆసుపత్రులకు తరలించే సమయంలో అవసరమైన తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలి.ఖైదీల ఎస్కార్ట్ డ్యూటీల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది ఖైదీల పూర్వ చరిత్ర జైలు నందు వారి ప్రవర్తన అంశాలను ముందుగానే తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలి. ఖైదీలను తరలించే రూట్ వాహనాలు మారుతున్న పరిస్థితుల ఆధారంగా తగిన భద్రతా ప్రణాళికలు రూపొందించాలి. జైలు అధికారులు కోర్టు అధికారులు వైద్య సిబ్బందితో సమన్వయం కలిగి వ్యవహరించాలి. ఏ చిన్న నిర్లక్ష్యం సెక్యూరిటీ బ్రీచ్ కు దారితీయవచ్చు ఖైదీలను హాస్పిటల్ కు తీసుకెళ్లే సమయంలో వారు పారిపోవడానికి లేదా బయట సంబంధాలు కలుపుకునే అవకాశాలు ఉన్నాయని భావించి అధిక జాగ్రత్తలు పాటించాలి. రైతులు మహిళలు మైనర్లు వృద్ధులను తరలించే విషయంలో అవసర%శీ% మేరకు జాగ్రత్తలు తీసుకునేలా ఎస్ ఓ పి నీ రూపొందించడం జరిగింది అన్నారు. ఎస్కార్ట్ డ్యూటీ అనేది అత్యంత బాధ్యత కలిగిన భద్రతా పద్ధతులతో నడిపించాల్సిన ప్రత్యేక విధి. ఖైదీ తప్పించుకుంటే అది పోలీస్ వ్యవస్థపై మచ్చగా మిగులుతుంది అని ఆయన తెలిపారు. వాస్తవిక పరిస్థితుల ఆధారంగా ప్రతి ఖైదీకి రిస్క్ ప్రొఫైల్ రూపొందించి అతనిపై ఎలా పర్యవేక్షణ కొనసాగించాలన్న దానిపై వివరణాత్మక వ్యూహం తయారుచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐజీ మీడియాతో మాట్లాడుతూ ఎస్కార్ట్ విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండదన్నారు. ఖైదీల రక్షణతోపాటు ప్రజా భద్రత పోలీస్ ల బాధ్యత అని గుర్తుంచుకోవాలని అందుకు అనుగుణంగా ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస్ రావు.నారాయన్ పేట ఎస్పీ యోగేష్ గౌతం.జోగులాంబ జోన్-అధికారులు ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు-విద్యార్థులు ధైర్యంగా ఉండాలి






-జిల్లా షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి

**నాగర్ కర్నూల్ : జూన్ 20 ప్రజా జ్యోతి** జిల్లా షీ టీమ్ ఇంచార్జి విజయలక్ష్మి ఆద్వర్యంలో శుక్రవారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం మరియు పోక్సో చట్టం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా షి టీమ్ ఇంచార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ నేడు మహిళలు ఉన్నత లక్షాలను నిర్దేశించుకుంటు బావిశత్తుపై కోటి బయట వారిపై నేరాలు పెరిగిపోతున్నాయని, మహిళ సాధికారతకు అవే ప్రధాన అవరోధాలుగా స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తిస్తున్నాయని, సమాజంలో మహిళల శరీర అకృత్యాలు పై అస్లిల అసభ్యకర వాక్యాలు చేస్తూ వికృత ఆనందం పొందే వారు ఎక్కువై పోయారని మహిళల గౌరవానికి ఉద్దేశపూర్వకంగా భంగం కలిగించే మాటలేవైన లైంగిక వేధింపుల కిందకే వస్తాయన్నారు.పని ప్రదేశాలలో,బస్లలో,ఆటో లలో ఇలా ప్రయాణంలో ఉన్న మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, ఇలా ఎక్కడి కక్కడ పాఠశాలలో కళాశాలలో కీచకులు తిష్ట వేసి ఆడపిల్లని కాల్చుకు తింటున్నారని మహిళల పై మానసికంగా శారీరకంగా దాడులకు పాల్పడితే మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ధాడికి పాల్పడిన వారిపై కఠిన మైన చర్యలు ఉంటాయని అన్నారు.ఈ మధ్య సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు ఎక్కువగా తమ సమయాన్ని వృధా చేసుకోవడమే కాకుండా అపరిచిత వ్యక్తులతో మోస పోతున్నారన్నారు. ప్రధాన కూడళ్లలో,చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ మేరీ సునీల గారు, షీ టీం మెంబెర్స్ వెంకటయ్య, భరోసా లీగల్ సపోర్ట్ గాయత్రీ, ఉపాధ్యాయిని-ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల ముందు విద్యార్థుల ఆందోళన



**నారాయణపేట టౌన్, జూన్20(ప్రజాజ్యోతి):**సస్పెండ్ చేసిన నారాయణపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల ఔట్ సోర్సింగ్ ప్రిన్సిపల్ జగదీష్ రెడ్డిని తిరిగి విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కళాశాల ముందు ఆందోళనతో చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఎ కారణము లేకుండా సస్పెండ్ చేసిన జగదీశ్వర్ రెడ్డిని తిరిగి విధుల్లో కొనసాగించాలన్నారు.ప్రిన్సిపల్ విధుల్లోకి తీసుకోకపోతే కళాశాలలో చదివే విద్యార్థులందరికీ టీసీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం ఏ రషీద్ ఆర్ ఎల్ సి కాజా బహుద్దీన్ కళాశాల దగ్గరకు చేరుకొని ఆందోళన చేయవద్దని సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుందామని చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమింప చేశారు.కాగ కళాశాలలో పనిచేసే ప్రభుత్వ లెక్చలర్లు ఆయనపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో సస్పెండ్ చేసినట్లు ప్రాథమిక సమాచారం.ఆందోళన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి



**జడ్చర్ల జూన్ 20 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటి మాజీ అధికార ప్రతినిధి దుశ్వంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవంతంగా అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించే వారికి మెండుగా ప్రజాధరణ లభిస్తుందని, అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అబ్జర్వర్లు సాంబయ్య, భాస్కర్ లతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.